అందుబాటులో గోనె సంచులు

ప్రజాశక్తి - పాలకోడేరు

పాలకోడేరు మండలంలో లక్ష 20 వేల గోనె సంచులు ధాన్యం కొనుగోలు నిమిత్తం అందుబాటులో ఉంచడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి వి.నారాయణరావు తెలిపారు. గరగపర్రు గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పాలకోడేరు సొసైటీ కార్యదర్శి నరసింహరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ ఈ సార్వా సీజన్‌లో 10,500 ఎకరాల్లో సాగు జరుగుతుందన్నారు. గరగపర్రు, కొండేపూడి, విస్సాకోడేరు గ్రామాల్లో వరికోతలు ప్రారంభమయ్యాయన్నారు. ధాన్యం కొనుగోలుకు మండలంలోని 12 రైతు సేవా కేంద్రంలో సుమారు లక్ష 20 వేల గోనె సంచులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ ఏడాది రైతులకు వారికి నచ్చిన రైస్ మిల్లులో ధాన్యం అమ్ముకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని చెప్పారు. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అయోమయంలో..
సాగునీటి సంఘాల ఎన్నికలు..!

ఈ నెల 21 జరగాల్సిన ఎన్నికలను వాయిదా వేసే యోచనలో ప్రభుత్వం?
అధికారికంగా నేడో, రేపో ప్రకటించే అవకాశం
ఓటర్ల జాబితాపై రెవెన్యూ అధికారులు తీరు చర్చనీయాంశం
ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వ తీరుపై ఆది నుంచి విమర్శలే

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

సాగునీటి సంఘాల ఎన్నికలపై అయోమయం నెలకొంది. ఈ నెల 21న జరగాల్సిన సాగునీటి సంఘాల ఎన్నికలను వాయిదా వేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఒకటి, రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత నాయకులకు అనుకూలంగా ఉన్న సమయంలో సాగునీటి సంఘాల ఎన్నికలను నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. 2016లో సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం గడువు పూర్తయినా సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించకుండా అడ్డగోలుగా ముందుకు సాగుతోంది. దీంతో కాలువల ఆధునికీకరణ వంటి పనులు పూర్తిగా పడకేసిన పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం వచ్చాక సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దీంతో రైతులు ఎంతగానో హర్షించారు. ఎన్నికలపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు మీద విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారికంగా జరగాల్సిన సాగునీటి సంఘాల ఎన్నికలను పార్టీ కార్యక్రమంలా చూస్తున్న పరిస్థితి ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్టోబర్ 16న సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించి 40 రోజుల్లో పూర్తి చేస్తామని స్వయంగా జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కానీ జరగలేదు. ఆ తేదీన ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేయలేదు. దీంతో రైతుల్లో తీవ్ర చర్చ కొనసాగింది. దీంతో అక్టోబర్ 21న సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి తొలి నోటిఫికేషన్ విడుదల చేశారు. అక్టోబర్ 22 నుంచి 31వ తేదీ మధ్య ప్రాదేశిక నియోజకవర్గాలు ఖరారు చేస్తారని తెలిపారు. నవంబర్ ఒకటి నుంచి రెండో తేదీ మధ్య ఈ నోటిఫికేషన్‌పై అభ్యంతరాలను పరిష్కరించి ప్రాదేశిక నియోజకవర్గాల జాబితా ప్రకటిస్తారన్నారు. నవంబర్ ఆరు నుంచి 11వ తేదీ మధ్య ఓటర్ల జాబితా సిద్ధం చేసి అభ్యంతరాల స్వీకరణ అనంతరం 13వ తుది జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. నవంబర్ 20వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్, 21వ తేదీన సాగునీటి సంఘాల ప్రతినిధులను ఎన్నుకునేందుకు సాధారణ సర్వసభ్య సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. ఏలూరు జిల్లాలో మేజర్ వాటర్ యూజర్స్ అసోసియేషన్‌లో ప్రాదేశిక నియోజకవర్గాలు 92, మైనర్ 253, మీడియం 11, రెండు ప్రాజెక్టు కమిటీలు తేల్చారు. పశ్చిమగోదావరి జిల్లాలో మేజర్ యూజర్స్ అసోసియేషన్‌లో 98, మైనర్-14, ప్రాజెక్టు కమిటీగా ఒకటిని తేల్చారు. అంతా సవ్యంగా సాగుతుందనుకున్న తరుణంలో ఎన్నికలను వాయిదా వేయాలనుకోవడం ఏంటో ఏ ఒక్కరికీ అర్థం కాకుండా పోయింది.

ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యాక వాయిదా వేయొచ్చా?

సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ అంతా చట్టం పరిధిలోనే జరుగుతోంది. అటువంటప్పుడు ఒకసారి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యాక ఇష్టానుసారంగా వాయిదా వేయడం సాధ్యమవుతుందా అన్న చర్చ ప్రజల్లో నడుస్తోంది. అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యాక, నాయకులకు ఖాళీ దొరికాక ఎన్నికలు నిర్వహించాలని అనుకోవడం ఏంటో జనాలకు అంతుచిక్కడం లేదు. సాగునీటి సంఘాల ఎన్నికలు సకాలంలో నిర్వహిస్తారా.. ఇష్టానుసారం అన్నట్లు తయారు చేస్తారో చూడాల్సి ఉంది.

రెవెన్యూ అధికారుల తీరుపై విమర్శలు

సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతోంది. ఓటర్ల జాబితాపై రెవెన్యూ అధికారుల తీరు చర్చనీయాంశంగా మారింది. ఈ నెల ఆరో తేదీ నుంచి 11వ తేదీ వరకూ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని తొలి నోటిఫికేషన్‌లో పేర్కొనడం జరిగింది. 13వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించాల్సి ఉంది. అసలు ఆ ప్రక్రియ జరిగిందో లేదో కూడా తెలియని పరిస్థితి. ఓటర్ల జాబితా సిద్ధం చేసిన తర్వాత పంచాయతీల వద్ద జాబితా డిస్‌ప్లే చేసి అభ్యంతరాలు స్వీకరించాల్సి ఉంది. ఈ విషయం రైతులకు తెలిసేలా మీడియా ద్వారా తెలియపర్చాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ కూడా ఎక్కడా జరగలేదు. అసలు అభ్యంతరాల స్వీకరణకు ఓటర్ల జాబితా పెట్టారో లేదో కూడా ఏ ఒక్కరికీ తెలియని పరిస్థితి నెలకొంది. రెవెన్యూ అధికారులు తమ సొంత కార్యక్రమంలా చేస్తున్నట్లు ఉందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు సైతం సాగునీటి సంఘాల ఓటర్ల జాబితాపై ఇప్పటివరకూ ఎటువంటి ప్రకటనా ఇవ్వకపోవడం, గోప్యంగా ఉంచడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది.

ప్రభుత్వోద్యోగులు నిబద్ధతతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - పాలకోడేరు

ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం, నగదు వసూలు వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. పాలకోడేరు తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ నాగరాణి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల వస్తున్న ఆరోపణలను దృష్టిలో ఉంచుకొని తనిఖీ సందర్భంలో ఉద్యోగులందరినీ వివిధ అంశాలపై ప్రశ్నించి పలు ఆదేశాలు జారీచేశారు. ముఖ్యంగా మండలంలో చేపట్టిన సర్వేలకు సంబంధించిన రికార్డులను, పిజిఆర్ఎస్ దరఖాస్తులను, పన్నులు వసూలు రిజిస్టర్లు, వివిధ అనుమతులు సంబంధించిన ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి సిబ్బందితో మాట్లాడుతూ అవినీతి ఆరోపణలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పనితీరు మార్చుకోవాలన్నాఉ. ఇటువంటి చర్యలు ఏ ఒక్కరు చేసినా జిల్లా యంత్రాంగం మొత్తానికి చెడ్డ పేరు వస్తుందని, దీంతో జిల్లా ప్రగతి కుంటుపడుతుందని తెలిపారు. కార్యాలయ పనివేళలను కచ్చితంగా పాటించాలన్నారు. ప్రభుత్వ శాఖల పనితీరు ప్రజల్లో గౌరవం పెంపొందించుకునేలా ఉండాలే తప్ప, హేళనగా మాట్లాడుకునే రీతిలో ఉండకూడదని హితవు పలికారు. ఈ తనిఖీల్లో భీమవరం ఆర్‌డిఒ కె.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, తహశీల్దార్ ఎన్‌బి.విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నాగరాణి

ధర్నాలను జయప్రదం చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీతారాం

ప్రజాశక్తి - భీమవరం

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 14వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో జరిగే ధర్నాతో పాటు 15వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం పిలుపునిచ్చారు. స్థానిక మెంటేవారితోటలోని సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి గోపాలన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు, మహిళలు, పిల్లలు, దళితులపై అత్యాచారాల సమస్యలు గాలికొదిలేసి, జమిలి ఎన్నికల నిర్వహణ ప్రజలకు ఉపయోగం లేని అంశాలను ముందుకు తీసుకురావడం దారుణమన్నారు. రైతులు, ప్రజల పాలిట ఉరితాళ్లుగా మారనున్న విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ పెంచుకుంటూపోతున్న నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టాలని, ఉచిత ఇసుక విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్యం షాపులు విచ్చలవిడి అమ్మకాలను నియంత్రించాలని, విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూనే ట్రూఅప్ ఛార్జీల పేరుతో రూ.20 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేయడాన్ని ఆపాలన్నారు. వాస్తవ సాగుదారులకు సహాయం, రోడ్ల మరమ్మతులు, నిర్మాణాలు తక్షణం చేపట్టాలని, ప్రభుత్వ ఇళ్ల కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించి పూర్తిచేయాలని, డంపింగ్ యార్డులు, శ్మశానవాటికల సమస్యలు, నీటికాలుష్యం, వాయుకాలుష్యం, ఆహారంలో కల్తీ వంటి సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లాలో అన్ని మండల తహశీల్దార్ కార్యాలయాల వద్దా ఆందోళనలు, 15న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనల్లో ప్రజలంతా పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబూరావు, కౌరు పెద్దిరాజు, కేతా గోపాలన్, డి.కళ్యాణి, బి.వాసుదేవరావు, కర్రి నాగేశ్వరరావు, పివి.ప్రతాప్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీతారాం

ఉద్దండుల ఉండికి రాజకీయ ప్రాధాన్యత

20 ఏళ్ల తర్వాత పూర్వ వైభవం
నామినేటెడ్ పదవుల్లో
నియోజకవర్గానికి గుర్తింపు

ప్రజాశక్తి - భీమవరం

రాజకీయ ప్రస్థానంలో ఉద్దండుల ఉండికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఎందరో స్వాతంత్ర సమరయోధులు, రాజకీయ ఉద్దండుల నిలయంగా ఉండి ఉంది. ప్రస్తుతం ఉండి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ నేతలకు నామినేట్ పదవులు అధిక మొత్తంలో కేటాయింపులు జరిగాయి. 1987 నుంచి ఉండి నియోజకవర్గం టిడిపికి కంచుకోటగా మారింది. గతంలో కలిదిండి రామచంద్ర రాజు (అబ్బాయిరాజు) ఐదు సార్లు ఎంఎల్‌ఎగా ఇక్కడి నుంచే గెలుపొంది పనిచేశారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు మంత్రివర్గంలో చిన్న పరిశ్రమల శాఖా మంత్రిగా, తర్వాత చంద్రబాబు మంత్రివర్గంలో విద్యుత్ శాఖా మంత్రిగా పనిచేశారు. తర్వాత జరిగిన ఎన్నికల్లో ఒకసారి మినహా మిగిలిన అన్నిసార్లూ టిడిపి గెలుపొందినప్పటికీ ఆశించిన మేర నేతలకు పదవులు దక్కలేదు. అయితే 20 ఏళ్ల సుదీర్ఘకాలం తర్వాత నియోజకవర్గానికి నామినేట్ పదవుల కేటాయింపులో ప్రాధాన్యత దక్కింది. గతంలో నరసాపురం పార్లమెంటు సభ్యుడిగా పనిచేసిన ప్రస్తుత ఉండి ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజును రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి స్థానం వరించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రకటించినప్పటికీ ఎన్నిక జరగాల్సి ఉంది. గతంలో ఉండి ఎంఎల్‌ఎగా పనిచేసిన ప్రస్తుత టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజుకు రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి దక్కింది. రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన వేగేశ్న సూర్యనారాయణ రాజు (కనకరాజు సూరి)కి క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి లభించింది. జనసేన ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న ఉన్న జుత్తుగ నాగరాజు, టిడిపి కాళ్ల మండల సీనియర్ నాయకుడు వీరవల్లి శ్రీనివాసులు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమితులయ్యారు. ఉండి నియోజకవర్గాన్ని అధిక పదవులు వరించడంతో రాజకీయ చర్చకు దారి తీసింది. అయితే కొంతమంది కూటమి నేతలు నామినేట్ పదవుల కేటాయింపులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

శాసనసభ ఉపసభాపతిగా రఘురామకృష్ణంరాజు

ప్రజాశక్తి - కాళ్ల

ఎందరో రాజకీయ ఉద్దండులు, స్వాతంత్ర సమరయోధులకు నిలయమైన ఉండి నియోజకవర్గం మరోసారి ప్రముఖ స్థానంలో నిలిచింది. టిడిపి కూటమి ప్రభుత్వంలో ప్రస్తుతం ఉండి నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యతిచ్చింది. నరసాపురం పార్లమెంట్ మాజీ సభ్యుడు, ఉండి ఎంఎల్‌ఎ కనుమూరు రఘురామ కృష్ణంరాజును రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి స్థానం వరించింది. గతంలో ఐదు సార్లు శాసనసభ్యునిగా పనిచేసిన కలిదిండి రామచంద్రరాజు (అబ్బాయిరాజు) కొంతకాలం పాటు ఎన్‌టిఆర్ మంత్రివర్గంలో చిన్న పరిశ్రమల శాఖా మంత్రిగా, చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో విద్యుత్ శాఖా మంత్రిగా పనిచేశారు.

నివాసాల మధ్య మద్యం దుకాణం వద్దు

రోడ్డుకు అడ్డంగా నిలబడి మహిళల నిరసన

ప్రజాశక్తి - నరసాపురం

పట్టణంలోని పీచుపాలెం రాజీవ్‌నగర్ కాలనీలో నివాసాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయొద్దంటూ స్థానిక మహిళలు బుధవారం ఆందోళన నిర్వహించారు. తమ కాలనీలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం వల్ల ఆ మార్గాన వెళుతున్న తమకు, విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కాలనీలో మద్యం దుకాణం ఏర్పాటు చేయొద్దంటూ రోడ్డుకు అడ్డంగా నిలబడి పెద్ద ఎత్తున నినాదాలు చేసి నిరసన ప్రదర్శన చేపట్టారు. తమ ప్రాంతాల నుంచి మద్యం షాపును వేరే ప్రాంతానికి తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో బళ్ల సాయిమోహన్, ముప్పిడి మనోహర్, మార్గదర్శ్, చిలకలపూడి ప్రసాద్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మహిళలు

నేటి నుంచి ఇంటింటా కేన్సర్ పరీక్షలు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మహేశ్వరరావు

ప్రజాశక్తి - భీమవరం

జిల్లా వ్యాప్తంగా గురువారం నుంచి ఇంటింటా కేన్సర్ పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు తెలిపారు. మారిన జీవన శైలి, ఆహారపు అలవాట్ల వల్ల ఆరోగ్యం పట్ల అవగాహన లేక సకాలంలో వ్యాధులు గుర్తించక అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ప్రస్తుతం ఇంటింటా సర్వేలో కేన్సర్, మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్‌సిడి 3.0 కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఎక్కువ మంది మహిళలు కేన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. నోటి, గర్భాశయ ముఖద్వారం, రొమ్ము కేన్సర్ అనుమానితులను గుర్తించి పిహెచ్‌సి వైద్యాధికారికి తెలియజేస్తారని, వారు ప్రాథమిక చికిత్స చేసి అనుమానితులను మంగళవారం, శుక్రవారాల్లో ఫాస్ట్ ట్రాక్ ఛానల్ లో ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్‌లకు పంపిస్తారని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన వారిపై దృష్టి పెట్టి అసంక్రమిత వ్యాధుల సర్వే ద్వారా అంచనా వేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. జిల్లా వైద్యాధికారులకు, ఎంఎల్‌హెచ్‌పిలకు, ఎఎన్ఎంలకు, ఆశాలకు ఇప్పటికే శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. రోజుకు 15 నుంచి 20 ఇళ్లు సర్వే చేయనున్నారని తెలిపారు.

విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలి

ప్రజాపోరులో సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - వీరవాసరం

టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ట్రూ అప్ చార్జీల పేరుతో పెంచిన రూ.20 వేల కోట్ల విద్యుత్ చార్జీలు తక్షణం రద్దు చేయాలని సిపిఎం జిల్లా నాయకులు జుత్తిగా నరసింహమూర్తి డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ప్రజా పోరు ప్రచార కరపత్రాలు బుధవారం నవుడూరు జంక్షన్‌లో పంచుతూ ప్రచారం చేశారు. ప్రచారంలో పాల్గొన్న సిపిఎం జిల్లా నాయకులు జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఒక రూపాయి కూడా పెంచమని చెప్పి ఈనాడు వాడుకున్న కరెంటుకు అదనపు చార్జీలని ట్రూ అప్ చార్జీలా పేరుతో ప్రజలపై భారాలు వేయటాన్ని ఖండించారు. సమీక్షలు మీద సమీక్షలు చేస్తున్నారు. కానీ ఈరోజుకీ సరైన ఇసుక పాలసీ లేదన్నారు. బడా వ్యాపారులు అక్రమంగా సరుకులు నిలువ చేసి కృత్రిమ కొరతలు సృష్టిస్తున్న వారికి ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 15వ తేదీ శుక్రవారం కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనకుడి బాబు, పాలకోటేశ్వరరావు, యళ్ల బండి నారాయణమూర్తి, కిలాడి సత్యనారాయణ పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకంగా తీసుకొస్తున్న జమిలి ఎన్నికల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం భీమవరం రూరల్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపోరు ప్రచార యాత్రలు తోక తిప్ప, గోట్లపాడు, గొల్లవానితిప్ప, రామాయణపురం గ్రామాల్లో కొనసాగాయి. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఒకే పన్ను, ఒకే భాష, ఒకే మతం, ఒకే సంస్కృతం, ఒకే జమిలి ఎన్నిక పేరుతో రాజ్యాంగంలో లౌకిక వాదానికి వ్యతిరేకంగా, భిన్నత్వంలో ఏకత్వంగా, కలిసిమెలిసి ఉన్న ప్రజల మధ్యన విభజన తీసుకురావడానికి ముందుకు వెళుతుందని, ప్రజలందరూ వ్యతిరేకించాలని అన్నారు. జమిలి ఎన్నికలకు మద్దతిస్తున్న టిడిపి కూటమి ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి జమిలి ఎన్నికల నిర్ణయాన్ని వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. జమిలి ఎన్నికల వల్ల ఆదాయం కలిసి వస్తుందని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న మాటలు సరైనవి కావన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి 15వ తేదీన కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తిరుమణి నాగేశ్వరావు, బొడ్డు లక్ష్మీపతి, వాటాల పెద్దిరాజు, వేగి మోహన్ రావు పాల్గొన్నారు.

భీమవరం : అధిక ధరలపై ప్రజలు సతమతమవుతున్నారని, భారాలు తగ్గించాలని సిపిఎం టౌన్ నాయకులు ఎం.వైకుంఠ రావు, బొక్క సత్యనారాయణ అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా ప్రజాపోరు కార్యక్రమంలో ప్రచారం చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడం దారుణమన్నారు. పెరుగుతున్న ధరలతో ఒకవైపు, పనులు లేక మరోవైపు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ వద్ద ఈనెల 15న చేపట్టే ధర్నా విజయవంతం చేయాలని కోరారు. సిపిఎం నాయకులు డి.త్రిమూర్తులు, దుర్గారావు, యాకోబు, మావుళ్లమ్మ, సత్యనారాయణ పాల్గొన్నారు.

వీరవాసరం : కరపత్రాలు పంచుతున్న నాయకులు

సిపిఎం మండల కార్యదర్శిగా శ్రీనివాస్

ప్రజాశక్తి - మొగల్తూరు

సిపిఎం మండల కార్యదర్శిగా పేరుపాలెం నార్త్ గ్రామానికి చెందిన ఒడుగు శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆ పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు కవురు పెద్దిరాజు తెలిపారు. సిపిఎం ఎనిమిదవ మండల మహాసభలు రెండో రోజు బుధవారం మొగల్తూరులోని పార్టీ కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా మండల కార్యదర్శిగా శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పెద్దిరాజు తెలిపారు.

అడిషనల్ ఎస్‌పి మురళీకృష్ణ బదిలీ

నరసాపురం : నరసాపురం ఎస్‌డిపిఒగా పనిచేస్తున్న అడిషనల్ ఎస్‌పి మురళీకృష్ణ తూర్పు గోదావరి జిల్లా అదనపు ఎస్‌పిగా బదిలీ అయ్యారు. ఈమేరకు బుధవారం రాష్ట్ర డిజిపి కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేసింది. మురళీకృష్ణ నరసాపురం డిఎస్‌పిగా ఆగస్టు 28న జాయిన్ అయ్యారు. ఆగస్టు 31న ఆయనకు అడిషనల్ ఎస్‌పిగా ఉద్యోగోన్నతి లభించింది. అప్పటి నుంచి ఆయన ఇక్కడే పని చేస్తున్నారు. గత నెల 28న నరసాపురం డిఎస్‌పిగా జి.శ్రీవేద నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

స్పీకర్ అయ్యన్నపాత్రుడును కలిసిన ఎంఎల్‌ఎలు

ప్రజాశక్తి - నరసాపురం

ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, అరవ శ్రీధర్ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడుకి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి ముగ్గురుకి అయ్యన్నపాత్రుడు అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.



పూలబొకే అందజేస్తున్న ఎంఎల్‌ఎలు

మోసపూరిత బడ్జెట్

మాజీ డిప్యూటీ సిఎం కొట్టు

తాడేపల్లిగూడెం : 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పే చంద్రబాబు నాయుడు తేనె పూసిన కత్తిలా ప్రజలను మోసం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఒక మోసపూరితమైన బడ్జెట్ అని మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైసిపి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోసం చేయడం అనేది చంద్రబాబుకి అలవాటుగా మారిపోయిందని, మూడు పార్టీలు కలసి నాటకం ఆడుతూ ప్రజలను నట్టేట ముంచారన్నారు. ఈ బడ్జెట్‌లో గత బడ్జెట్ కంటే 41 కోట్లు ఎక్కువ చూపించారు. కాగ్ నివేదిక ప్రకారం 9 శాతం వృద్ధి ఉన్నది ఇప్పుడు మైనస్ 2 శాతం తక్కువగా మారిందని, అలాంటప్పుడు ఏవిధంగా గత బడ్జెట్ కంటే ఎక్కువ చూపించారో అర్థం కావట్లేదన్నారు. ఇదంతా ఒక అంకెల గారడీ మాత్రమే అని తేటతెల్లం అవుతుందన్నారు. గత ప్రభుత్వం కంటే 20 శాతం అప్పులు ఎక్కువగా పెంచారని, దీనికి పచ్చమీడియా ప్రజలను మోసం చేస్తూ వార్తలు ప్రచారం చేస్తుందన్నారు. ఏడాదికి మూడు సిలిండర్‌లు ఇస్తానని చెప్పి కోటి 54 లక్షల కుటుంబాలకు ఇవ్వాల్సిందని, 850 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో పెట్టి ఎంతమందికి ఇస్తారో చెప్పాలన్నారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి కింద కుటుంబంలో ఒక విద్యార్థికి ఇచ్చేలా రూ.6,500 కోట్లు పెడితే కుటుంబంలో అందరూ విద్యార్థులకు ఇస్తానని తల్లికి వందనం కింద రూ.5,387 కోట్లు కేటాయించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ బడ్జెట్ ద్వారా రైతుల నోట్లో మట్టి కొట్టారన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకుంటూ చంద్రబాబు ప్రజలను తేనె పూసిన కత్తిలాగా మోసం చేస్తున్నారన్నారు. ముప్పిడి సంపత్ కుమార్, గుండెమోగుల సాంబయ్య, కర్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటింటా వైద్య పరీక్షలు

భీమవరం : ఈనెల 14వ తేదీ నుంచి ఇంటింటికీ వైద్య సిబ్బంది కేన్సర్ పరీక్షలు నిర్వహించనున్నారని కలెక్టర్ సిహెచ్.నాగరాణి తెలిపారు. స్థానిక కలెక్టరేట్లో ఎన్‌సిడి 3.0 వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ సమగ్ర కేన్సర్ స్క్రీనింగ్ ద్వారా ఇంటింటికీ రక్తపోటు, మధుమేహం, నోరు, బ్రెస్ట్, సర్వైకల్ (గర్భసంచి ముఖ్య ద్వారం) పరీక్షలు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఎమ్ఎహెచ్‌పి, ఎఎన్ఎం, ఆశాలు 9 నెలల పాటు సర్వే జరుగుతుందని తెలిపారు. 30 ఏళ్లు దాటిన స్త్రీ, పురుష జనాభాకు నోటి కేన్సర్ కోసం పరీక్షలు చేస్తారన్నారు. 30 ఏళ్లు దాటిన స్త్రీలలో రొమ్ము, గర్భాశయ ముఖద్వార కేన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయనున్నారని తెలిపారు. అసాధారణ కేసులను వైద్యాధికారులు పరీక్షించి అనుమానితులను మంగళ, శుక్ర వారాలలో(ఫాస్ట్ ట్రాక్ ఛానల్‌తో ప్రీవెన్టివ్ ఆన్కాలజీ యూనిట్లకు) జిల్లా కేంద్ర ఆసుపత్రికి రిఫర్ చేస్తారని తెలిపారు. ప్రజలలో పూర్తి అవగాహన కల్పించాలని, సంబంధిత లైన్ డిపార్ట్మెంట్‌ల సహాయ సహకారాలతో ప్రతి ఒక్కరూ ఈ పరీక్షలు చేసుకొనే విధంగా చూసి ప్రజలు కేన్సర్ బారిన పడకుండా ముందు జాగ్రత్తలు పాటించి కేన్సర్‌ను ముందుగానే గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.మహేశ్వర రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుధా లక్ష్మీ, డిస్ట్రిక్ట్ ప్రోగ్రామింగ్ మేనేజ్మెంట్ ఆఫీసర్ పాల్గొన్నారు.

రోడ్డు సేఫ్టీ ఎన్‌జిఒ జిల్లా సభ్యునిగా రంగసాయి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

రోడ్డు సేఫ్టీ ఎన్‌జిఒ జిల్లా సభ్యులుగా శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయిని నియమించినట్లు జిల్లా రవాణాశాఖాధికారి ఉమా మహేశ్వరరావు ఉత్తర్వులు అందించారని రంగసాయి బుధవారం తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖాధికారి ఆదేశాల మేరకు జిల్లాల వారీగా రోడ్డు ప్రమాదాలు-నివారణ, ప్రమాదాల తరువాత ప్రభుత్వ పరంగా అందించే పారితోషికం తదితర అంశంపై స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఎంపిక చేశారని, ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్ అని, జిల్లా ఉన్నతాధికారులతో పాటు సంఘ సేవకులను నియమించారన్నారు. దానిలో భాగంగానే తనకు సభ్యునిగా అవకాశం కల్పించారని తెలిపారు. ఇచ్చిన బాధ్యతలను చిత్తశుద్ధిగా నిర్వహిస్తానని, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

అంతర్జాతీయ తెలుగు సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెనుగొండ

పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ ఎస్‌వికెపి, డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్, ఆదికవి నన్నయ యూనివర్సిటీ, మద్రాస్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ తెలుగు సదస్సు ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహిస్తునట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవివి.అప్పారావు తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం ప్రిన్సిపల్ మాట్లాడుతూ విశ్వర్షి వాసిలి వాఙ్మయ వరివస్య అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సు బ్రోచర్ నన్నయ యూనివర్సిటీ ఇన్‌ఛార్జి విసి ఆచార్య వై.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, కాలేజీ డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు, తెలుగు శాఖ పూర్వ విభాగాధిపతి ఆచార్య రంకి రెడ్డి రామ్మోహన రావు, నన్నయ యూనివర్సిటీ తెలుగు విభాగాధిపతి సదస్సు కన్వీనర్ డాక్టర్ కెవిడి వరప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగాధిపతి షేక్ ఆదంషా, అధ్యాపకులు కె.సురేష్ బాబు, కెవి.సుబ్బారావు పాల్గొన్నారు. ఔ

ఉచిత కంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు(చినబాబు) అన్నారు. భీమవరం త్యాగరాజ భవనంలో ఆర్యవైశ్య వర్తక సంఘ భవనం, ఏలూరు ఆశ్రమం ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చినబాబు ప్రారంభించి మాట్లాడారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సదుపాయాలతో కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వర్తక సంఘం భవన అధ్యక్ష, కార్యదర్శులు వబిలిశెట్టి వెంకటేశ్వరరావు, తటవర్తి నాగ బదరీ లక్ష్మీనారాయణ, కోశాధికారి కురిశేటి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఏలూరు ఆశ్రమ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు కూడా నిర్వహిస్తామని అన్నారు. సుమారు 480 మంది కంటి పరీక్షలు నిర్వహించుకున్నారని, కొందరికి ఉచితంగా కళ్లజోళ్లను అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు టంగుటూరి నారాయణ, మడిపల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, బోండా కోటేశ్వరరావు, గుళ్లపల్లి సత్యనారాయణ, పరుచూరి నాగేశ్వరరావు, యువజన సంఘం అధ్యక్షులు జూలూరి వెంకటేష్ పాల్గొన్నారు.

వేరుశనగ పంట పొలాలు పరిశీలన

ప్రజాశక్తి - నరసాపురం

మండలంలోని తుర్పుతాళ్ళ రైతు సేవా కేంద్రాల పరిధిలో పోలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ ఇ.అనిల్ కుమారి మాట్లాడుతూ వేరుశనగ పంట పొలాలను సందర్శించి కలుపు యాజమాన్యం గురించి వివరించారు. కలుపు మొక్కలు పంటకు పోటీ రావడం వల్ల చేను ఎదుగుదల కష్టతరంగా మారుతుందని, కలుపు వల్ల పంట దిగుబడి 25 నుంచి 50 శాతం వరకు తగ్గే అవకాశం ఉందన్నారు. పంట సమయంలో 28 నుంచి 42 రోజుల మధ్య కలుపు ఏరివేత చేపట్టాలని, 60 రోజుల వరకూ పంటలో కలుపు మొక్కలను పూర్తిగా తొలగించాలన్నారు. గింజలు ఏర్పడే సమయంలో పంట మొక్క వేరు భాగంలో ఉండే మట్టి కదలకుండా జాగ్రత్తపడాలన్నారు. ఈ సమయం ముందే కలుపు మొక్కలను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ ఎ.లక్ష్మినారాయణ, విహెచ్ఎ జీవన్, విఆర్ఒ డేవిడ్, ఎహెచ్ఎ.దిలీప్, రైతులు కొండేటి రాంబాబు, అడ్డాల బాలబాలాజీ, కృష్ణ పాల్గొన్నారు.

పాదుపు పెట్టుబడి ఎంపికపై ప్రాజెక్టు వర్క్

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం డిగ్రీ కాలేజీ విద్యార్థులతో గ్రామీణ ప్రాంతాల్లో పొదుపు పెట్టుబడి ఎంపికపై ప్రాజెక్టు వర్కును నిర్వహించినట్లు కాలేజ్ ప్రిన్సిపల్ పి.సిద్ధాలరావు బుధవారం తెలిపారు. అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కె.స్వరూపరాణి సారథ్యంలో మొదటి సంవత్సరం బిఎ విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో పొదుపు పెట్టుబడి ఎంపికలపై ప్రాజెక్టు వర్క్ చేయటం జరిగిందని చెప్పారు. అక్టోబరు 31 అంతర్జాతీయ పొదుపు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ప్రాజెక్టు ప్రారంభించినట్లు తెలిపారు. గూగుల్ ప్రశ్నావళి సహాయంతో గణపవరం, జల్లికొమ్మర, అర్థవరం, నిడమర్రు, ఎనేకపల్లి, పెదనిండ్రకొలను, చానమిల్లి, ఉప్పులూరు గ్రామాల్లో 268 కుటుంబాల నుంచి ఆదాయం, పొదుపు తదితర అంశాలపై విద్యార్థులు సేకరించినట్లు తెలిపారు. సేకరించిన వివరాల నివేదికను తమకు అందజేసినట్లు చెప్పారు. విద్యార్థులు చిన్నవయస్సులోనే పొదుపు అలవాటు చేసుకోవాలని అన్నారు. జయవంతంగా ప్రాజెక్టును చేయటం వల్ల భవిష్యత్తులో పరిశోధనలు చేయాలనుకునే వారికి సర్టిఫికేట్ అందించామని తెలిపారు. ప్రాజెక్టులో పాల్గొన్న విద్యార్థులకు కిడ్డీ బ్యాంకులను బహుమతులుగా అందజేశారు.

రేపు రెవెన్యూ శాఖ సేవలపై సమీక్ష

ప్రజాశక్తి - నరసాపురం

పట్టణంలోని తెలగా కళ్యాణ మండపంలో ఈనెల 15న నరసాపురం డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారుల సమావేశం తెలగకళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు ఆర్‌డిఒ దాసిరాజు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ సిహెచ్.నాగరాణి, జెసి రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొని రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షిస్తారని తెలిపారు. జిల్లా అధికారులతో పాటు నరసాపురం డివిజన్‌లోని వివిధ మండలాల తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు అందరు పాల్గొంటారని, రెవెన్యూ సేవలు అనగా పట్టాదారు పాస్ పుస్తకాల మంజూరు, కుటుంబసభ్యుల ధృవపత్రం, రీ సర్వే సమస్యలు, ఎఫ్-లైన్ పిటిషన్లు, ఆదాయ ధృవపత్రాల మంజూరు, కుల ధృవీకరణ పత్రాలు మంజూరు వంటి సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారు. రెవెన్యూ శాఖకు సంబంధించి సమస్యలు ఉన్న ప్రజలు ఫిర్యాదులను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

న్యుమోనియా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - భీమవరం

స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ చదలవాడ నాగరాణి సాన్స్(సోషల్ అవేర్నెస్ అండ్ యాక్షన్ టు నేబ్యులైజ్ న్యుమోనియా) వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ వరకు వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి సందర్శించి ఐదేళ్ల పిల్లలకు న్యుమోనియా లక్షణాలు గుర్తించి చికిత్స అందించనున్నట్లు తెలిపారు. 12వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు జరుగుతున్న న్యుమోనియా నుంచి సురక్షితంగా ఉండాలంటే బిడ్డను వెచ్చగా ఉంచాలన్నారు. శుభ్రమైన తాగునీరు, ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.మహేశ్వర రావు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు

5 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - ఆచంట

పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ పరిధిలో బెల్ట్ షాప్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ మద్దాల శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బుధవారం నిర్వహించిన దాడులలో ఆచంట మండలం వల్లూరు గ్రామానికి చెందిన గుబ్బల బాలాజీని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 5 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రాము, సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

చదువరుల సంఘం, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు భీమవరం పట్టణంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తెలిపారు. బుధవారం భీమవరంలో ప్లకార్డుల సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14న డిఎన్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో వారోత్సవాలను ప్రారంభిస్తామని, ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రా రెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. వారం రోజులపాటు శ్రీఆదిత్య, కెజిఆర్ఎల్ ఫార్మసీ, ఎస్ఆర్‌కెఆర్ కళాశాల, ప్రభుత్వ కళాశాలల్లో, 6 మున్సిపల్ పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహిస్తామని, గ్రంథాలయాల పట్ల అవగాహనా ర్యాలీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పోటీలు నిర్వహిస్తామని అన్నారు. భీమవరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలైన కుముదవల్లి, రాయకుదురులో కూడా అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తామని, 20న క్విట్ ఇండియా స్థూపం వద్ద ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

పెనుమంట్ర : ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు మార్టేరు శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి పి.టి.శివకుమార్ బుధవారం తెలిపారు. ఈ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ప్రతీ రోజు ఒక్కో అంశంగా వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు, పాటల పోటీలు, క్విజ్ పోటీలు జరుగుతాయని అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.



నరసాపురం : వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్‌డిఒ

నరసాపురం : ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను సబ్ కలెక్టర్ ఛాంబర్‌లో నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు బుధవారం ఉదయం విడుదల చేశారు. ఈనెల 14న బాలల దినోత్సవంతో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవుతాయని గ్రేడ్ వన్ లైబ్రరియన్ కెజెఎస్ఎల్ కుమారి తెలిపారు. 15వ తేదీ పుస్తక ప్రదర్శన, పత్రికా పఠనం పోటీ, డ్రగ్స్‌పై అవగాహనా సదస్సు, 16వ తేదీ వ్యాసరచన పోటీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 17వ తేదీ కవి సమ్మేళనం, కవితల పోటీ, పాటల పోటీ, 18వ తేదీ చదరంగం పోటీ, మ్యూజికల్ చైర్స్, రన్నింగ్ రేస్ పోటీలు, 19వ తేదీ మహిళా దినోత్సవం, క్విజ్ పోటీలు, 20వ తేదీ డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన, చదవడం మాకిష్టం కార్యక్రమంపై అవగాహనతో విద్యార్థులకు ఈ వారోత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ ముగింపు సభలో బహుమతి ప్రధానం జరుగునని, ఈ వారోత్సవాల కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సహకార సంస్థలు పాల్గొని గ్రంథాలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరారు. రెడ్డప్ప ధవేజి, రంగినీడి సుబ్బారావు, సుధీర్ మోహన్, సూర్యం బాబు, శ్రీనివాస్, సతీష్, ఆచారి పాల్గొన్నారు.

గణపవరం : ఈనెల 14 నుంచి గణపవరంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ పరిపాలకులు ఎన్.సుభాషిణి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని చెప్పారు.

పాలకొల్లు : ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పాలకొల్లు శాఖ గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి వర్ధనపు శాంత కుమారి తెలిపారు. వారోత్సవాలను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వంగా నరసింహారావు ప్రారంభిస్తారని తెలిపారు.

ప్లాస్టిక్‌రహిత సమాజానికి కృషి చేయాలి

బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్

ప్రజాశక్తి - భీమవరం టౌన్

మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం నడుంబిగించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్ అన్నారు. భీమవరం జంక్షన్ రైల్వే స్టేషన్ ఆవరణలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి పేపర్ కవర్స్, గన్ని బ్యాగ్‌లను ప్రయాణీలకు అందించే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూటన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం చూడాలంటే ప్రజలంతా మమేకం కావాలని అన్నారు. రైల్వేస్టేషన్ అధికారులు నాయుడు, అరసవల్లి ట్రస్ట్ అధ్యక్షులు అరసవల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్లాస్టిక్ ప్రాణ హాని అని తెలిసి కూడా ప్రజలు విపరీతంగా వినియోగించుకోవడం దారుణమని, ప్లాస్టిక్‌ను నిషేధించి గుడ్డ సంచులనే వాడాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి ప్లాస్టిక్ నిషేధ ప్రతిజ్ఞ నిర్వహించి రైల్వే ప్రయాణికులకు ప్లాస్టిక్ రహిత సంచులను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

క్రీడా కిట్లు అందజేత

ప్రజాశక్తి - పాలకొల్లు

బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్‌కెపి టివిఆర్ ప్రైమరీ స్కూల్‌లో బుధవారం యుకెఎస్ క్లబ్ ద్వారా విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేశారు. క్యారం బోర్డులు, షటిల్ బ్యాట్స్, వాలీ బాల్, బేస్ బాల్, క్రికెట్ బ్యాట్స్, బంతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముచర్ల సంజయ్, గవర్నర్ పెనుమాక రామ్మోహన్, అధ్యక్ష, కార్యదర్శులు జక్కంపూడి మదన్, వేరుకొండ దుర్గాప్రసాద్, సత్తినీడి రాజా, కటారి నాగు, గందం యేసు, కొండ్రెడ్డి సూరిబాబు, మంగిన సాయి, పస్యావుల రవి, యర్రంశెట్టి వెంకటరత్నం, సంగినీడి రంగబాబు, అడ్డాల ప్రసాద్ పాల్గొన్నారు.

సమిష్టి కృషితో కీటకజనిత వ్యాధులు దూరం

మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు

తాడేపల్లిగూడెం : పరిసరాల పరిశుభ్రత ద్వారా వ్యాధులకు దూరంగా ఉండొచ్చని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు తెలిపారు. బుధవారం వెంకటరామన్నగూడెం ఆరోగ్య కేంద్రం పరిధిలోని రామన్నగూడెంలో జరుగుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన, వెక్టర్ కంట్రోల్ కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ప్రజలకు అవగాహనా సదస్సులు ఏర్పాటు చేశారు. అనంతరం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో వార్డు ఆరోగ్య, పోషణ అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్య నియమాలు పాటించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీటినిల్వలు లేకుండా చేసుకొని, వారానికొకసారి ఫ్రై డే డ్రై డే పాటించినట్లయితే దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్ట వచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆరోగ్య కార్యదర్శులు దానమ్మ, సుశీల, సరళ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు జ్యోతి కుమారి, లక్ష్మీ, ఆరోగ్య సహాయకులు రత్నాజీ పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసరాలు అందజేత

పాలకొల్లు రూరల్ : పాలకొల్లు రూరల్ గ్రామ పంచాయతీ యాళ్లవాని గరువులో వైలె చిట్టిబాబుకు చెందిన ఇల్లు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ విషయం తెలుసుకున్న ధర్మారావు ఫౌండేషన్ వారు వారి సహృదయాన్ని మరోసారి చాటుకున్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు, బియ్యం, కాయగూరలు, నిత్యావసర సరుకులు, వంట సామాగ్రిని చిట్టిబాబు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాముల రజనీకుమార్, దొడ్డ శ్రీనివాస్, పెనుమత్స శ్రీనివాసరాజు, ఇంటి శ్రీరాముడు, అందికోటి వీరభద్రం, రాయి ప్రసాద్, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు కాశీపాడులో మెగా వైద్య శిబిరం

గణపవరం : 71వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా కాశీపాడు సొసైటీ కార్యాలయ ఆవరణలో జిల్లా పిఎంపి అసోషియేషన్ సహకారంతో ఈనెల 14న మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు అఫీషియల్ పర్సన్ ఇన్‌ఛార్జి కెవి రామలక్ష్మి తెలిపారు. శిబిరంలో అన్నిరకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, మందులు అందజేస్తారని తెలిపారు. స్థానికులు వైద్యశిబిరాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

నాయకర్‌కు విప్ పదవి రావడంపై హర్షం

నరసాపురం : నరసాపురం ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్‌కు విప్ పదవి రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి నరసాపురం పట్టణంలోని జనసేన కార్యాలయం వద్ద జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు సంబరాలు జరుపుకున్నారు. నాయకర్‌కు కార్యకర్తలు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ సంబరాల్లో నాయకర్ సైతం పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

వినతులు సకాలంలో పరిష్కరించాలి

మొగల్తూరు : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వినతులను సకాలంలో పరిష్కరించాలని తహశీల్దార్ కె.రాజకిషోర్ సిబ్బందికి సూచించారు. మొగల్తూరులోని రెవెన్యూ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్.త్రిశూలపాణి, పలు శాఖల అధికారులు ఉన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యానికి పెద్ద పీట

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

గ్రామాల్లో పారిశుధ్యానికి పెద్దపీట దిశగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని దండగర్ర గ్రామ సర్పంచి పిల్లా రాంబాబు పేర్కొన్నారు. మండలంలోని దండగర్ర గ్రామంలో స్వచ్ఛభారత్ ఆధ్వర్యంలో కేటాయించిన నూతన ట్రాక్టర్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామపంచాయతీలకు మరిన్ని నిధులు ఇచ్చి గ్రామ స్వరాజ్యం తెచ్చేదిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. దీనికి సహకరించిన ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి కాసాని రాంబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలి

కమిషనర్ కె.రామచంద్రా రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

వార్డులలోని ప్రజలందరూ గవర్నమెంట్ వారు ఇంటింటికి అందజేసిన డస్ట్ బిన్స్ ద్వారా తడి చెత్త, పొడి చెత్త విడిగా అందజేయాలని కమిషనర్ కె.రామచంద్రారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. భీమవరం పట్టణంలోని స్థానిక 34వ వార్డులో కమిషనర్ కె.రామచంద్రారెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా ఆయన వార్డు సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు డ్రెయినేజీలలో సిల్టును తొలగించేలా, ఖాళీ స్థలాల్లో చెత్తను తొలగించేలా సంబంధిత యజమానికి నోటీసులు జారీ చేయాలని సానిటరీ, వార్డు సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. వార్డు పరిధిలో అనధికార కట్టడాలను గుర్తించి నోటీసులు జారీ చేసేలా టౌన్ ప్లానింగ్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. స్థానిక ఎఎస్ఆర్ నగర్ పార్క్‌ను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. కమిషనర్‌తో పాటు ఈ తనిఖీలో సానిటరీ ఇన్‌స్పెక్టర్, ఎఇలు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే స్టార్టప్‌లతో ఆదాయం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

విద్యార్థి దశలోనే స్టార్టప్‌లతో మంచి ఆదాయాన్ని పొందుతూ చదువు కొనసాగించవచ్చని, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ, నిశాంత్ వర్మ విద్యార్థులకు సూచించారు. బుధవారం కళాశాలలో సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్ సెంటర్ ఆయన చేతుల మీదగా ప్రారంభించారు. సెంటర్ ప్రారంభించిన అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ తమ కళాశాలలో ఇప్పటి వరకు ఆరు స్టార్టప్‌లు ఏర్పాటు చేసి విద్యార్థులు మంచి ఆదాయాన్ని పొందుతున్న విషయం మిగిలిన విద్యార్థులు గమనించాలని ఆయన సూచించారు. గత రెండు సంవత్సరాలుగా 30 మందికి పైగా సిఎస్‌డి విద్యార్థులు పలు సాఫ్ట్‌వేర్, స్టార్టప్స్‌తో పాటు రిమోట్ ఇంటర్న్ షిప్ చేయటం పట్ల ఆయన విద్యార్థులను అభినందించారు. ప్రధానంగా సిఎస్‌డి, సిఎస్ఐటి విభాగాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఇతర విభాగాల విద్యార్థులు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్‌తో పాటు స్టార్టప్ కల్చర్ కూడా ప్రారంభించేందుకు ఈ సెంటర్ విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బిహెచ్‌విఎస్.రామకృష్ణరాజు, సిఎస్‌డి విభాగం ఇన్‌ఛార్జి హెడ్ డాక్టర్ డాక్టర్ ముదునూరి సురేష్ పాల్గొన్నారు.

ప్రాతళ్లమెరకలో ట్రెయినీ ఐఎఎస్ బృందం పర్యటన

ప్రజాశక్తి - కాళ్ల

మండలంలోని ప్రాతళ్లమెరక గ్రామంలో ఐఎఎస్ బృందం క్షేత్రస్థాయి పర్యటన బుధవారం నిర్వహించారు. ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ నుంచి వచ్చిన కాత్యాయని సింగ్-ఐఎఫ్ఎస్, శ్రీకృష్ణశ్రీరామ్ సుషీర్-ఐఎఎస్, లక్ష్మణ్ ఆనంద్ ఐఎఫ్ఎస్, భగత్ శ్యామల్ కళ్యాణరావ్ - ఐఎఎస్, రూపాలి సురాణా-ఐఆర్ఎస్(ఐటి)లు ఫీల్డ్ స్టడీ అండ్ రిసర్చ్ ప్రోగ్రామ్ (ఎఫ్ఎస్ఆర్‌పి) ఫర్ 99వ ఫౌండేషన్ కోర్సులో భాగంగా గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. మండలస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులు అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలతో మమేకమై వారు తయారు చేసిన అల్లికలు, ఎంబ్రాయిడరీ లను పరిశీలించారు. విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రాతళ్లమెరక గ్రామంలో చేస్తున్న ట్రస్టు అధినేత, దాత వేగిరాజు శివవర్మ గ్రామాభివృద్ధి కోసం చేస్తున్న వివిధ పనులను అడిగి తెలుసుకుని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వేగిరాజు శివవర్మ, సర్పంచి కంతేటి ఉష శ్రీనివాసరాజు, ఉప సర్పంచి కంతేటి చంద్రావతి సుబ్బరాజు పాల్గొన్నారు.

ఎన్‌పిసిఐ లింకును బ్యాంక్ ఖాతాలకు అనుసంధానించాలి

భీమవరం : కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు జమ అయ్యేందుకు ఎన్‌పిసిఐ లింకును వారి బ్యాంకు ఖాతాలకు అనుసంధానం అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వార్డు అడ్మిన్ సెక్రటరీలతో గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ వివిధ రకాల ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవ్వాలంటే ఎన్‌పిసిఐ బ్యాంక్ ఖాతాకు అనుసంధానం చేయాల్సివుందన్నారు. గూగుల్ మీట్‌లో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా ప్రదర్శన

నరసాపురం : సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల ప్రక్రియకు సంబంధించి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సాగునీటి సంఘాల వారీగా, ఆయకట్టు వారీగా ఉన్న భూములకు చెందిన రైతులకు సంబంధించి ఓటర్ల జాబితాను రూపొందించారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను గ్రామ సచివాలయాల వద్ద ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. అభ్యంతరాలను ఈనెల 12, 13 తేదీల్లో వ్యక్తం చేసేందుకు అవకాశం కల్పించారు. మండలంలోని రుస్తుంబాద్, నరసాపురం, వేములదీవి, కొప్పర్రు సాగునీటి వినియోగదారుల సంఘాల పరిధిలో ఓటర్ల జాబితాలపై ఎటువంటి అభ్యంతరాలు రాలేదని తహశీల్దార్ టి.రాజ రాజేశ్వరి తెలిపారు. నాలుగు సాగునీటి సంఘాల పరిధిలో 17,480 మంది రైతులు ఓటర్లుగా నమోదైనట్లు తహశీల్దార్ తెలిపారు.

'విద్యార్థుల్లో సృజనాత్మక కళను వెలికితీయాలి'

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

విద్యార్థులలో ఉన్న సృజనాత్మకమైన కళను వెలికి తీసి ప్రోత్సాహం అందించాలని, పర్యావరణ పరిరక్షణ, దేశ భక్తి, తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని లయన్స్ గవర్నర్ కాకరాల వేణుబాబు అన్నారు. బుధవారం స్థానిక గరల్స్ హైస్కూల్‌లో లయన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు అధ్యక్షతన పొన్నాడ సుబ్రహ్మణ్యం రూపొందించిన పీస్ పోస్టర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని విద్యార్థులకు పీస్ పోస్టర్ ఆవశ్యకతను వివరించారు. లయన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థినిలకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. లయన్ కొప్పిశెట్టి రమణయ్య విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ మద్దుకూరి శ్రీహరి, డైమండ్స్ లయన్స్ చెన్నా రెడ్డి, సతీష్, కాళ్ల గోపీకృష్ణ పాల్గొన్నారు.

ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు చిన్న పట్టణం అయిన ఇక్కడ పెద్ద నేతలు ఉండటంతో కళా, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక, రాజకీయ, క్రీడల్లో ప్రముఖ స్థానాల్లో ఉన్నారని నర్సాపురం ఆర్‌డిఒ దాసిరాజు చెప్పారు. పాలకొల్లు కాస్మో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బుధవారం చెరుకూరి బుద్ధావతారం రాజు స్మారక ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్‌ను నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో 45, 55, 65, 70 వయస్సు వారికి 3 రోజుల పాటు పోటీలు నిర్వహిస్తున్నారు. ఆర్‌డిఒ మాట్లాడుతూ ఆల్ ఇండియా స్థాయిలో రెండోసారి పాలకొల్లులో క్రీడలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. తహశీల్దార్ యాళ్ల దుర్గా కిషోర్, ఉపాధ్యక్షులు ఆర్.సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 9th ADDITIONAL DISTRICT JUDGE (MACT) AT KOVVUR, W.G.DT.
M.V.O.P.No: 81/2023.
Between:
1. Devarapalli Divya Vani and another ...Petitioners
And
1. Sri. A.Anand Kumar and others ...Respondents
Notice to 4th Respondent.
4thRespondent:Devarapalli/Andru Sindhu, D/o. Andru Narasimharao @ Tirupatayya, Ex W/o. Devarapalli Naveen Kumar, Aged 27 years, Female, Hindu, R/o. Muppinavarigudem Village, Buttaigudem Mandal, Eluru Dt,. Jangareddygudem PJCJC.
In the above matter you are the 4th Respondents and for your appearance the case was posted to 05-12-2024. On that day you can appear on your own or through an Advocate before the Hon'Ble court at 10.30 A.M. Hence the case is decreed against you in your absence.
(Order of the Hon'Ble court)
Koduri Narasimha Rao
Advocate
Kovvur, E.G.Dt., A.P.

S.R.K.R. ENGINEERING COLLEGE (AUTONOMOUS)
Accredited by AICTE, New Delhi and Affiliated to JNTUK, Kakinada, NAAC with A+ Grade, CHINNA AMIRAM (PO) :: BHIMAVARAM, W.G.Dt.
☎ 98488 23332
ADMISSION NOTIFICATION FOR M.Tech (CATEGORY-B ADMISSION: 2024-2025)
Candidates seeking admission into M. Tech Courses under Category-B admission for the academic year 2024-25, shall contact college office along with original certificates on or before 18-11-2024, 5.00PM.
The admissions will be made as per guidelines from APSCHE
PRINICIPAL

20న కొబ్బరిచెక్కల పోగుకు వేలంపాట

నరసాపురం: పట్టణంలోని కపిలమల్లేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 20న కొబ్బరిచెక్కలు పోగు చేసుకునే వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఇఒ కె.రామచంద్రరావు తెలిపారు. ఆసక్తిగల పాటదారులు రూ.25 వేలు దరవాత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు పాట జరుగుతుందన్నారు.

పేరు మార్పు ప్రకటన
మొలుగుమాటి సుకన్య (కొత్తపేరు), తండ్రి మొలుగుమాటి నాగేశ్వరరావు, వయస్సు 24 సం॥రాలు, R/o. D.No.3-79, పోలవరం, చాట్రాయి మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521214 నా ఆధార్ నెం.5715 1403 2442 అడ్రస్‌లో నివసించుచున్నాను. ఇప్పుడు నా పేరును మొలుగుమాటి చుక్కమ్మ (పాతపేరు) తండ్రి మొలుగుమాటి నాగేశ్వరరావు నుండి మొలుగుమాటి సుకన్య (కొత్తపేరు)గా మార్చుకుంటున్నాను. తదుపరి ఇక నుండి నా లావాదేవీల కోసం నా కోసం నా కొత్తపేరును ఉపయోగించవలెను.
మొలుగుమాటి సుకన్య, D/o.నాగేశ్వరరావు
డోర్.నెం.3-79, పోలవరం,
చాట్రాయి మండలం, కృష్ణాజిల్లా.

LOST EMERGENCY CERTIFICATE
I, POTABATTULA DURGA PRASAD, son of Venkatarao, residing at Door No. 45-2-14, Velamgudem, Palakollu - 534260, West Godavari District, Andhra Pradesh, India, Aadhaar Number: 947795102600, hereby states that in 2011, I had to urgently travel to India and obtained an Emergency Certificate with the number 866524 through the Indian Embassy. However, after arriving in India, I have misplaced this certificate. If anyone finds it, please hand it over to the address mentioned above or to the Palakollu Police Station. Meanwhile, if I find the certificate myself, I will submit it to the Palakollu Police Station.
Contact Number: 7799156484

మహారాజశ్రీ భీమవరం 2nd అడిషనల్ సివిల్ Judge (జూనియర్ డివిజన్) మరియు 1st క్లాసు మేజిస్ట్రేట్ వారి కోర్టులో
ఓ.ఎస్.551/2022
వాది : వరద నాగరాజు, S/o.సత్యనారాయణ, వార్డు నెం.16, ఆకివీడు, ప.గో.జిల్లా.
ప్రతివాదులు : బతిన సత్యవతి, వైఫ్ ఆఫ్ సత్యనారాయణ, అసిస్టెంట్, యూనియన్ బ్యాంకు, ఆకివీడు.
Order 5 Rule 20 C.P.C. ప్రకారం
ప్రతివాదికి నోటీసు
పై నెంబర్ ఓ.ఎస్‌లో ప్రతివాదికు కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిన అమలు జరగనందున కోర్టు వారు దావాను ది.13.12.2024 తేదికి వాయిదా వేసినారు. కావున ప్రతివాది పై తేదీన పైకోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటలకు హాజరై మీ సంజాయిషీ తెలుపుకోవలసినదిగాను లేని పక్షంలో మీ పరోక్షంలో ఓ.ఎస్ తీర్మానం కాబడునని ఇందుమూలముగా తెలియ చేయడమైనది.
భీమవరం — మోగంటి శివకృష్ణ
ది.13.11.2024 — వాది తరుపు లాయర్.
సెల్: 98485 39039

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి.నెం.13/2024
బిట్వీన్:
ఆళ్ళ రాంబాబు ...పిటీషనరు
మరియు
సంకు శ్రీనివాసరావు వగైరాలు ...రెస్పాండెంట్లు
పై నెంబరు గ్రంథములో పిటిషనరు అయిన ఆళ్ళ రాంబాబు, తండ్రి సూర్యనారాయణ, బువ్వనపల్లి గ్రామ కాపురస్తుడు యీ క్రింద పేర్కొన్న రెస్పాండెంట్లుపై ఇన్‌సాల్వెంటుగా డిక్లేరు చేయించమని పిటిషను దాఖలు చేసుకొన్నాడు.
రెస్పాండెంటు : 1.సంకు శ్రీనివాసరావు, తండ్రి సత్యనారాయణ బువ్వనపల్లి 2.సంకు శ్రీనివాసరావు, తండ్రి వెంకట్రావు బువ్వనపల్లి 3.అంబటి సంజీవరావు, తండ్రి సుబ్బారావు, నిడమర్రు 4.మండా రవిశ్రీనివాసరావు, తండ్రి సత్యనారాయణ అనే సత్యం, నిడమర్రు 5.చిక్కా సూర్య కుమారి, భర్త సూర్యచంద్రరావు, 6.గొర్లి భవాని, భర్త శ్రీనివాస్, బువ్వనపల్లి 7.వుయ్యూరి భీమరాజు, తండ్రి శ్రీనివాసు, బువ్వనపల్లి 8.వెలగలేటి సుబ్బలక్ష్మి, భర్త సుబ్బారావు, బువ్వనపల్లి 9.కోడూరి పెదమాణిక్యాలరావు, తండ్రి నాగమునేశ్వరరావు 10.తెలగరెడ్డి వరప్రసాద్, తండ్రి రామకృష్ణ, గణపవరం 11.తెంటు రామకృష్ణ, తండ్రి కన్నయ్య, గణపవరం 12.బండారు సింహాచలం, తండ్రి రాముడు, గణపవరం 13.తాడి రామకృష్ణ, తండ్రి రాముడు, గణపవరం 14.తాడి దుర్గభవాని, భర్త సింహాచలం, గణపవరం 15.మందల దానయ్య, తండ్రి రామారావు, గణపవరం 16.కూసంపూడి సుబ్బరాజు, తండ్రి రామభద్రిరాజు, గణపవరం 17.సంకు సుబ్బారావు, తండ్రి జగ్గయ్య, బువ్వనపల్లి 18.సమయం సుబ్బారావు, తండ్రి నాగేశ్వరరావు, బువ్వనపల్లి 19.తోపు ఏసుబాబు, తండ్రి రామారావు, బువ్వనపల్లి 20.బేతపూడి ప్రశాంత్, తండ్రి అభిమన్యుడు, ఎనికేపల్లి 21.చిన్నంశెట్టి వీరాస్వామి, తండ్రి శివరాంబాబు, అడవికొలను 22.అల్లుమోలు శ్రీరంగ, తండ్రి భాస్కరరావు, బువ్వనపల్లి 23.అల్లుమోలు గణేష్, తండ్రి విష్ణుమూర్తి, బువ్వనపల్లి 24.చిట్టూరి లక్ష్మి రాజేశ్వరి, భర్త అన్నవరం, బువ్వనపల్లి 25.సందా సోమశేఖర్, తండ్రి సత్యనారాయణ, బువ్వనపల్లి 26.సంకు విజ్ఞాన చక్రవర్తి, తండ్రి సత్యనారాయణ, బువ్వనపల్లి 27.మసినాని సూర్య ప్రకాషరావు, తండ్రి పెద్దాచార్యులు 28.బెజవాడ ఏసు ప్రకాశం, తండ్రి పాపారావు, పాలకొల్లు 29.బెజవాడ సూర్యాకాంతం, భర్త పాపారావు, పాలకొల్లు 30.బెజవాడ బ్యాలగ్రాసె, భర్త ఏసు ప్రకాశం 31.నాయ్యు సద్గురుమూర్తి, తండ్రి పల్లారావు 32.రామినీడి వెంకటేష్, తండ్రి సత్యనారాయణ, రావిపాడు 33.కొత్తపల్లి వెంకటలక్ష్మి, భర్త శ్రీనివాసరావు, తణుకు. 34.వడ్డి ఏసు వరప్రసాద్, తండ్రి చంద్రరావు, సీతాళం కొండేపాడు 35.సలాది రత్న దుర్గ, భర్త చిన అప్పన్న.
ఇంకను ఎవరికయిన అభ్యంతరములు వగైరాలు ఉన్నపై కోర్టు వారి యదుట ది.25-11-2024 తేదీన స్వయముగా గాని ప్లీడరు గారి ద్వారా గాని అభ్యంతరములు తెలుపుకొనవచ్చును.
పి.ఆంజనేయరాజు, అడ్వకేటు,
తాడేపల్లిగూడెం.సెల్:98480 18256